నేటి తరానికి ఆదర్శ నాయకుడు ఎన్టీఆర్

- కృష్ణాజిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు

పటమట, జనవరి 18(ప్రభ న్యూస్) : కృష్ణాజిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తెలుగువారి గొప్ప తనాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని, నాటి తరానికి , నేటి తరానికి నేటికి తెలుగువారి మనసులో దైవంగా నిలిచారన్నారని కృష్ణాజిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ గౌరవఅధ్యక్షులు కోనేరు బసవేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గోగునేని ధనశేఖర్, కార్యదర్శి ధనేకుల రామకాళేశ్వరావు తదితరులు పాల్గొని ఎన్టీఆర్ కు ఘననివాళులర్పించారు.

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పిస్తున్న కృష్ణా జిల్లా ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు

ముగ్గురు వ్యక్తులు కొట్టారని ఫిర్యాదు

పాయకాపురం, జనవరి 18(ప్రభా న్యూస్): ముగ్గురు వ్యక్తులు అర్ధరాత్రి ఇంటి తలుపులు తట్టి తనను కొట్టారని ఫిర్యాదు ఓ బాధితుడు సింగ్ నగర్ పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రామకృష్ణపురం ప్రాంతానికి చెందిన ఎస్ కే ఇమ్రాన్ అనే వ్యక్తి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా అటుగా ముగ్గురు వ్యక్తులు వినోద్,ఇస్మాయేల్, బాబీ అనువారు రోడ్లపై పెద్దగా అరుచుకుంటూ వెళ్తున్నారని, అందుకు ఇమ్రాన్ ఎందుకు అలా అరుస్తున్నావని అడగటం జరిగింది. ఈ క్రమంలో ఆ ముగ్గురు అర్ధ రాత్రి సమయంలో ఇమ్రాన్ ఇంటి తలుపులు కొట్టి, ఇంట్లో నుండి వచ్చిన ఇమ్రాన్ను ఆ ముగ్గురు కలసి కొట్టారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

CHANGE OF NAME

I, **CHALLAKOLUSU LAKSHMI SWATHI** (Old Name), W/o Challakolusu Uday Kiran. D.NO.31-13-2, Pothinenivari Street, Machavaram, Vijayawada. 520004, Andhra Pradesh. I have changed my name as **AKKALA LAKSHMI SWATHI** (New Name). Hereafter my name is known as **AKKALA LAKSHMI SWATHI** (New Name).

CHANGE OF NAME

I, **SANTHOSI SIRIGIRI** (Old Name) W/o. BRAHMAM SIRIGIRI, resident of At D.No. 21-46, SIDDARDHA NAGAR, GOLLAPUDI- 521225, Andhra Pradesh India Hence I have Changed My Name to SANTOSHI SIRIGIRI (New Name) hereafter My Name is Known As **SANTOSHI SIRIGIRI** (New Name).

CHANGE OF NAME

I, **LAXMI CHENNAKESAVA RAO MEDAM** (Old Name), S/O Medam Venkateswarlu, D.NO. 41-20/3-22/1, Mannavari Street, Krishna lanka, Vijayawada, 520013 Andhra Pradesh. Hereafter my name is known as LAKSHMI CHENNAKESAVA RAO MEDAM (New Name). Hereafter my name is known as **LAKSHMI CHENNAKESAVA RAO MEDAM** (New Name).

CHANGE OF NAME

I, **PATAPALLI KRUPA PRAKASAM** (Old Name), S/O Pathapalli Deva Prakasam, D.NO. 47-8-5/1, Chinna Rice Mill Road, Gunadala, Vijayawada - 52004, Andhra Pradesh. I have changed my name as PATHAPALLI KRUPA PRAKASAM (New Name). Hereafter my name is known as **PATHAPALLI KRUPA PRAKASAM** (New Name).

విజేతలకు బహుమతులు అందజేత

గంపలగూడెం, జనవరి 18 (ప్రభ న్యూస్): క్రీడా పోటీలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వైకాపా నాయకుడు ఇడుపులపాటి రాంబాబు అన్నారు మండలంలోని పెద్దకొమిర గ్రామంలో రెండు రోజులుగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతి అందజేసి అభినందించారు కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

రాణిగారితోటలో కళ్ల అద్దాల పంపిణీ

కృష్ణలంక, జనవరి 18 (ప్రభన్యూస్) :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన 2 వ విడత జగనన్న సురక్ష కార్యక్రమం రాణిగారి తోట 17 వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి ప్రారంభించారు. తూర్పు నియోజకవర్గం ఇన్చార్జి దేవినేని అవినాష్ ఆదేశాల మేరకు స్థానిక 17 వ డివిజన్ లోని శాంపిల్ బిల్డింగ్ నందు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి పాల్గొని పేదలకు,వృద్దులకు కళ్ళ జోళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరోగ్య సిబ్బంది,సచివాలయం సిబ్బంది డివిజన్ అధ్యక్షులు కాశీ మరియు తాజుద్దీన్ పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు శ్రీ తుమ్మల మధుసూదన్‌రావు, డి.నెం.32-6-13, ప్రజాశక్తి నగర్, విశాలాంధ్ర రోడ్, విజయవాడ వారు ది.12-01-2024న ప్రజాశక్తి నగర్‌లోని వారి ఇంటి వద్ద నుండి సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజీకు వెళ్లే దారిలో ది.22-12-1984 తేదీ గల సబ్ రిజిస్టర్ బెంగళూరు నార్త్ తాలుకా కర్ణాటక రాష్ట్రం వారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు నెం. 3528/84-85 పోయినది. సదరు దస్తావేజులు దొరికిన వారు పై తెలిపిన నా క్లయింటు అడ్రసుకు తెలుపగలరు.

నామాల కోటేశ్వరరావు, న్యాయవాది
మొగల్రాజపురం, విజయవాడ-10

ఎన్నికలు సమీపిస్తున్న వేళ...

- వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా పెరుగుతున్న చేరికలు

బొర్రా తిరుపతిరావుకి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి దేవినేని ఉమా, కేశినేని చిన్ని

విజయవాడ రూరల్ జనవరి 18 (ప్రభ న్యూస్) : ఒక పక్క నియోజకవర్గ ఇన్చార్జ్ల నియామకాల్లో వైఎస్సార్సీపీ అధిష్టానం తర్జన బర్జన పడుతున్న తరుణంలో ఆ పార్టీ నుంచి తెలుగుదేశంలోకి వలసలు కొనసాగుతునే ఉన్నాయి. ఈ క్రమంలో ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. గొల్లపూడి గ్రామం మాజీ ఎంపీటీసీ బొర్రా తిరుపతిరావు కుటుంబ సభ్యులు మరియు అనుచరులు వారు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. కాగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామ తెలుగుదేశం పార్టీ సమక్షంలో వైసీపీ శ్రేణులు తెలుగుదేశంలోకి చేరిన వారందరికీ కండువా కప్పి దేవినేని ఉమా, కేశినేని శివనాద్ (చిన్ని) పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

23న పుట్రేల మారెమ్మ తల్లి హుండీ లెక్కింపు

విస్సన్నపేట, జనవరి 18 (ప్రభా న్యూస్): విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామంలో నుంచి ఉన్న మారెమ్మ తల్లి అమ్మవారి ఉండి నెల 23వ తారీకు ఉదయం 10 గంటలకు లెక్కింపు జరుగుతుందని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కోటగిరి సునీల్ బాబు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వైసీతారామయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొంటారు. అదేవిధంగా ఏప్రిల్ ఒకటి 2024 నుండి మార్చి 31, 2025 సంవత్సరమునకు గాను పూజా ద్రవ్యములు, సానిటరీ వస్తువులు సప్లై చేయటానికి మరియు అమ్మవారి నిత్యాలంకరణ తిరునాళ్ల పర్వదినాన గజమాలలు, పూలదండలు తదితరులు, అమ్మవారి శేష వస్త్రాలకు సంబంధించి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఈవో తెలిపారు.

మంచినీటి ట్యాంకర్లు అందజేస్తున్న ఎంపీ కేశినేని నాని

ఎంపీ కేశినేని నాని కృషి అభినందనీయం

- ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

మైలవరం,జనవరి 18(ప్రభ న్యూస్) : నియోజకవర్గ అభివృద్ధి విషయంలో నాది,ఎంపీ కేశినేని నాని ది ఒకటే మాట అని, ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, మిగతా సందర్భాలలో అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పని చేస్తామని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్న విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) కృషి అభినందనీయమన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎంపీ కేశినేని నానితో కలసి ఎమ్మెల్యే వసంత 17 గ్రామాలకు సంబంధించిన తాగునీటి ట్యాంకర్లను (ట్రాక్టర్ల సాయంతో నడిచేవి) అందజేశారు. 5వేల లీటర్ల సామర్ధం కలిగిన ఒక్కో ట్యాంకర్ రూ.2.50 లక్షల వ్యయం కాగా మొత్తం రూ.42.50 లక్షల ఎంపీ నిధులను వెచ్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్లలో తన హయాంలో మైలవరం నియోజవర్గ సమస్యలపై ఎంపీ కేశినేని నాని ఎప్పుడూ సామాజిక స్పృహతో స్పందిస్తూ అప్పట్లో వేరే పార్టీలో ఉన్నప్పటికీ, తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారని పేర్కొన్నారు. ఎంపీ నిధుల నుండి తను కోరినట్లు రూ.1.80 కోట్ల నిధులు మంజూరు చేసి, పలు సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,వైసీపీ నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పృథ్వి ఎస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

PARAS
నమోదిత మరియు కార్పొరేట్ కార్యాలయం: డి.నెం.1-55, రాజప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-I, మజీద్‌బండ రోడ్డు, కొండాపూర్, హైదరాబాద్-84, CIN: U67120TG2007PLC053327,
ఫోన్: 040-41413333, ఫ్యాక్స్: 040-41413301. ఇ-మెయిల్: co@paras.org.in వెబ్: www.paras.org.in

అనుబంధం-I
హామీగల ఆస్తులు / స్థిరాస్తి యొక్క అమ్మకం కొరకు
సీలు వేసిన టెండర్లు-కం-ఇ-వేలం అహ్వానిస్తూ ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) క్రింద ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) యొక్క నిబంధనలతో చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) క్రింద **ఖాతా: మెస్సర్స్ వివిం కమోడిటీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్** లో స్థిరాస్తి అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత, తనఖాదారు & గ్యారంటారు / లకు తెలియజేయడమేమనగా హామీగల రుణదాతకు తనఖా ఉంచిన దిగువ పేర్కొనబడిన స్థిరాస్తిని, **మెసర్స్ పృథ్వి ఎస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్** (PARAS) యొక్క అధీకృత అధికారిచే దానిని స్వాధీనం చేసుకోబడినందున **మెస్సర్స్ వివిం కమోడిటీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,** దీని డైరెక్టర్‌చే ప్రాతినిత్యం వహించబడినది, శ్రీ వీర శోభనాద్రి మరియు తనఖాదారులు / గ్యారంటార్లు శ్రీ వీర శోభనాద్రి, శ్రీమతి వి శివకుమారి, శ్రీ కెవిఆర్ విద్యాసాగర్ మరియు శ్రీ కే మోహన్ కుమార్ నుండి హామీగల రుణదాత అనగా PARAS కు బాకీ ఉన్న **రూ.42,64,73,527/- (నలభై రెండు కోట్ల అరవై నాలుగు లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) 30.11.2023** నాటికి, సహా తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు రాబట్టుట కొరకు 21.02.2024న **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే"** పద్ధతిన సీలు వేసిన టెండర్లు-కం-ఇ-వేలం ద్వారా దిగువ సంతకందారుచే SARFAESI Act యొక్క నిబంధనల క్రింద దిగువ సంతకందారుచే విక్రయించబడును.

స్థిరాస్తి వివరణ

శ్రీ కుక్కల వెంకట రామ విద్యాసాగర్‌కు చెందిన, ఆర్.ఎస్.నెం. 739 లో మల్లవల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియా, బాపులపాడు మండలం, నూజివీడు ఎస్ఆర్ఓ, క్రిష్ణాజిల్లా వద్ద ఉన్న ఎ.లు. 4.34 సెంట్లు లేదా 1.758 హెక్టార్ల విస్తీర్ణంగల భూమి మరియు సరిహద్దులు: తూర్పు: డొక్కు గీతాదేవికి చెందిన భూమి, దక్షిణం: కుక్కల క్రిష్ణకుమారి & మోహన కుమార్‌కి చెందిన భూమి, పడమర: కుక్కల వెంకట రామ విద్యాసాగర్‌కు చెందిన భూమి, ఉత్తరం: శివవరపు కళ్యాణమ్మకు చెందిన భూమి.

రిజర్వు ధర : రూ **70,00,000/-**	బయానా సొమ్ము ధరావత్తు : రూ **7,00,000/-**

ఆసక్తిగల బిడ్డరు పైన పేర్కొనబడిన విధంగా అస్తి స్థలము వద్ద **16.02.2024న ఉ.11.00 గం.ల నుండి మ.02.00 గం.ల** మధ్య ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చును.

వేలం తేదీ, బిడ్ ఫారం సమర్పించుటకు చివరి తేదీ, రిజర్వు ధర, బయానా సొమ్ము ధరావతు, బిడ్ పెంపుదల మొత్తం మరియు వేలం సమయం యొక్క వివరాలు దిగువ పేర్కొనబడినవి.

20.02.2024న మ.2.30 గం.ల నుండి మ.3.00 గం.ల వరకు దిగువ చిరునామాలో వేలం నిర్వహించబడును.

మెస్సర్స్ పృథ్వి ఎస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్, నమోదిత మరియు కార్పొరేట్ కార్యాలయం: డి.నెం.1-55, రాజప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-I, మజీద్‌బండ రోడ్డు, కొండాపూర్, హైదరాబాద్-500 084,

క్ర.సం.	రిజర్వు ధర	బయానా సొమ్ము ధరావత్తు	బిడ్ సమర్పించుటకు చివరి తేదీ	వేలం తేదీ	అంతర్గత బిడ్డింగ్ మరియు టెండర్లు తెరచు సమయం	బిడ్ పెంపుదల
1	రూ. 70,00,000/- (డెబ్బై లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 7,00,000/- (ఏడులక్షల రూపాయలు మాత్రమే)	19.02.2024న సా.5.00 గం.ల లోపు	21/02/2024 (బుధవారం)	ఉ.11.30 నుండి మ.12.30* వరకు	రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)

*ప్రతి 5 నిమిషాల ఆటో పొడిగింపుతో ఇ-వేలం సమయం అనగా ఒకవేళ ఇ-వేలం ముగింపుకు ముందు బిడ్ చేయబడితే, ఇ-వేలం ముగింపు సమయం ప్రతి 5 నిమిషాలకు పొడిగించబడును.

అమ్మకం వద్ద, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com **ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" లో పాల్గొనుటకు ప్రజలను ఆహ్వానించడం జరుగుచున్నది. సర్వీస్ ప్రొవైడర్ యొక్క చిరునామా వివరాలు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి : శ్రీ ధరణి క్రిష్ణ, సంప్రదించవలసిన నెం.9948182222, ఇ-మెయిల్ ఐడి :** (1) dharani.p@c1india.com **మరియు** (2) andhra@c1india.com.

ఆసక్తి కలిగి పాల్గొనదలచినవారు హామీ గల రుణదాత యొక్క దిగువ పేర్కొన్న ఖాతాలో స్వీకరించుటకు ఇ-వేలం యొక్క జమచేయుటకు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి/ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఇఎండి మొత్తాన్ని జమచేయాలి.

ఖాతా నెం.	100631100000229
హామీగల రుణదాత	మెస్సర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
బ్యాంక్	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శాఖ	మిడ్ కార్పొరేట్ శాఖ, పంజాగుట్ట, హైదరాబాద్
ఐఎఫ్ఎస్‌సి కోడ్	UBIN0577901

ఆసక్తిగల బిడ్డర్లు అవసరమైన వివరాలు అనగా ఇఎండి చెల్లింపు యొక్క రుజువు, పాన్ కార్డు, ఆధార్, చిరునామా మరియు ఐడి రుజువులతో బిడ్‌ఫారాలను పైవేలం పట్టికలో పేర్కొన్న చివరి తేదీ వరకు సమర్పించవలసినదిగా కోరడమైనది. ఆసక్తి గల బిడ్డర్లు దిగువ చిరునామా వద్ద 19.02.2024న సా॥5.00గం॥ల వరకు చేరు విధముగా దిగువ సంతకందారునికి రిజిస్టర్డ్ పోస్టు/స్పీడ్ పోస్టు/కొరియర్ ద్వారా పై డాక్యుమెంట్ల యొక్క స్వయం ధృవీకృత ప్రతులతోపాటు అన్ని విధాల పూర్తి చేసిన బిడ్ ఫారం యొక్క హార్డ్ కాపీని పంపాలి. **శ్రీ వి.సుబ్రమణ్యం, అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, (లీగల్ & రిజల్యూషన్స్) సంప్రదించవలసిన మొబైల్: 7799670239. ఆఫీస్ ల్యాండ్ లైన్ నెం. 040-41413345, ఇమెయిల్ ఐడి:** co@paras.org.in.

ఆసక్తి గల పాల్గొను వారు / బిడ్డర్లు అస్తిని దర్శించవలసినదిగా సలహా ఇవ్వబడుచున్నది మరియు ఇ-వేలంలో పాల్గొనుటకు ముందు తమంతటతాము పూర్తిగా సంతృప్తి చెందవలెను మరియు ఇ-వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ www.paras.org.in/tenders ద్వారా వెళ్ళవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

ఇ-వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com మరియు www.paras.org.in/tenders ద్వారా వెళ్ళవలసిందిగా ఆసక్తి గల పాల్గొను వారు / బిడ్డర్లకు సలహా ఇవ్వబడుచున్నది మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్ ఫారాలు సమర్పించుట కొరకు ఇ-వేలం మొదలగు వాటి గురించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, ప్రొసీజర్, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను కూడా సంప్రదించవలసి ఉంటుంది. ఒకవేళ ఏదేని కారణం చేత పైన పేర్కొనబడిన వేలం షెడ్యూల్ విఫలమైతే, paras వారు వేలంలో SARFAESI Act 2002 యొక్క నిబంధనల క్రింద ప్రైవేట్ ట్రీటీ ద్వారా ఇట్టి నోటీసు ద్వారా వేలం క్రింద హామీగల అస్తులు విక్రయించుటకు హక్కు కలిగి ఉన్నారు. పైన పేర్కొనబడిన తేదీన మరియు ఇతర వివరాలపై అమ్మకం నిర్వహించుట గురించి, **మెస్సర్స్ వివిం కమోడిటీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్** యొక్క రుణగ్రహీత / గ్యారంటార్లు / న్యాయ వారసులు / తనఖాదారులకు కూడా ఇది నోటీసుగా ఉండగలదు.

తదుపరి వివరణల కొరకు ఆసక్తిగల పార్టీలు సంప్రదించగలరు శ్రీ వి.సుబ్రమణ్యం, అధీకృత అధికారి మొబైల్ నెం. 7799670239 లేదా 040-41413345 (ఆఫీస్ ల్యాండ్‌లైన్).

తేది: 17/01/2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : హైదరాబాద్ పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్